www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | ఆదివారం 13, సెప్టెంబర్, 2026





## ఆయన మాటే శాసనం

# ఆ నినాదానికీ గ్రహణం

### - తుమ్మల "హడావుడి"కి నెల దాటింది

ఒకప్పుడు ఆయన మాటే శాసనం.. ఆయన మాట ఇస్తే అది నెరవేరి తీరుతుందనే నమ్మకం. ఆయన ఆదేశిస్తే,సూచన చేస్తే ఎలాంటి సమస్య అయినా తక్షణ పరిష్కారానికి నోచుకునేది. ఏజెన్సీ ప్రాంతవాసులతో అపర భగీరధునిగా పేరు తెచ్చుకున్న ఆయన తాజాగా ఏజెన్సీ ప్రాంతానికి సంబంధించిన ఒక విపత్కరమైన సమస్య పరిష్కారం కోసం చేసిన ఆదేశాలు సూచనలు తక్షణ అమలుకు నోచుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. భద్రాచలం నుండి వెంకటాపురం మీదుగా వాజేడు వరకు ఇటీవల ప్రయాణించిన ఆయన భద్రాచలం నియోజకవర్గం లోని రహదారుల పరిస్థితి చూసి చలించిపోయారు తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేశారు. రహదారుల బాగు కోసం తక్షణమే సంబంధిత మంత్రితో మాట్లాడారు. వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని కాంట్రాక్ట్ రద్దు చేయాలంటూ సూచన కూడా చేశారు.. నెల రోజు క్రితం ఆయన ఇంత హడావిడి చేసిన రహదారి దుస్థితిలో ఏ మార్పు రాలేదు

నివాస్ బట్టు

- మంత్రి మాటే లెక్క చేయని కాంట్రాక్టర్
- అపర భగీరధుని "హామీ" అమలుకు దూరమేనా..?
- మాట ఇస్తే నెరవేర్చే నైజం పోయిందా..?
- మారని భద్రాచలం -వాజేడు రోడ్ల దుస్థితి
- అవసరమైతే కాంట్రాక్ట్ రద్దు చేయమన్నారు..?
- ఆ తర్వాత ఏం జరిగిందో పట్టించుకోలేదు
- తుమ్మల హామీ హడావుడికే పరిమితమా..?
- పట్టు వదలని విక్రమార్కుడికి పట్టించుకోని తన మా..?
- ప్రజలు నరకయాతన పడుతున్నా పట్టింపు లేని కాంగ్రెస్
- అమలు కాని హామీపై తుమ్మల దృష్టికి తీసుకువెళ్లలేరా..?





# ఆయన మాటే శాసనం

# ఆ నినాదానికీ గ్రహణం





ఒక నెల రోజుల క్రితం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలం నుండి వెంకటాపురం మీదుగా వాజేడు వరకు ఓ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం వచ్చారు. ఆ సందర్భంలో నియోజకవర్గంలోని ర్యాంపుల కారణంగా అత్యంత అద్వానంగా మారిపోయిన రహదారుల పరిస్థితి చూసి స్వయంగా ఇబ్బందులను అనుభవించిన ఆయన తక్షణమే ఆ సమస్య పరిష్కారం కోసం సంబంధి శాఖ మంత్రితో ఫోన్ ద్వారా సమస్యను వివరించారు. ప్రజల బాధలను స్వయంగా అనుభవించిన ఆయన ఆర్ అండ్ బి శాఖ మంత్రికి ఇబ్బందులను కూలంకుషంగా వివరించి వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు అవసరమైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ సంబంధించి కాంట్రాక్టర్ రద్దుచేసి ఆ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలు కూడా తీసుకోవాలని సూచన చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాటంటే మాటే.. చెప్పింది చేసే వరకు నిద్రపోరు... అనే నమ్మకంతో ఉన్న ఏజెన్సీ వాసులు రహదారుల దుస్థితిపై ఆయన దృష్టి పెట్టడంతో ఇక పరిష్కారమే అన్న ఆనందం వ్యక్తం చేశారు. తుమ్మల రాకతో ఆయన రహదారుల పరిస్థితి పై చొరవ తీసుకోవడంతో వెంకటాపురం వాజేడు మండలాల్లో అధికార పార్టీ లో హడావుడి వాతావరణం నెలకొంది. ఒక కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా ఇతర పార్టీలు ప్రజలు కూడా రహదారి సమస్యకు మోక్షం లభించబోతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. తుమ్మల చెరువు నేపథ్యంలో రహదారి నిర్మాణానికి సంబంధించిన ప్రభుత్వ పరంగా ఫార్మాలిటీస్ పూర్తి అయిన కాంట్రాక్టర్లు మాత్రం చలనం కలగలేదు. అధికారులు కాంట్రాక్టర్లు ఒకసారి వచ్చి చూసి వెళ్లారు తప్ప ఇప్పటివరకు పనులకు సంబంధించిన ప్రగతి మాత్రం కదలని పరిస్థితి. తుమ్మల హడావుడికి నెల రోజులు పూర్తయిన ఇక్కడ రోడ్డు పనులు మాత్రం ప్రారంభం కాలేదు. కనీసం ఈ విషయాన్ని అధికార పార్టీ నేతలు సైతం ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లుగా అనిపించలేదు. వర్షాకాలం పేరు చెప్పి తప్పించు కోవడానికి పెద్దగా వర్షాలు కూడా లేవు. మరి ఎందుకు ఇంకా రహదారి పనుల నిర్మాణంలో జాప్యం జరుగుతుందో మళ్లీ తుమ్మల నాగేశ్వరావు ఆరా తీయాల్సిన అవసరం ఉంది.



